సీఎం స్ఫూర్తి..సేవా దీప్తి

అందరి క్షేమం ఆకాంక్షించే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజును నియోజకవర్గంలో గురువారం పండగలా జరుపుకొన్నారు. సంక్షేమ ప్రదాత స్ఫూర్తితో వాడవాడలా విస్తృతంగా సేవా కార్యక్రమాలు నిర్వహించారు. రక్తదాన శిబిరాల నిర్వహణ, పేదలకు చీరలు, రోగులకు పండ్ల పంపిణీ వంటి కార్యక్రమాలతో తమ అధినేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

- పండగలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ జన్మదినోత్సవం
- వాడవాడలా విస్తృతంగా సేవా కార్యక్రమాలు


12వ వార్డులో పేదలకు బియ్యం, చీరలు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ రోహిణి


11వ వార్డులో పేదలకు అన్నదానం చేస్తున్న మేయర్ హరి వెంకటకుమారి


9వ వార్డులో వృద్ధులకు దుప్పట్లు అందిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు జీవీ, కార్పొరేటర్ స్వాతి


19వ వార్డు జాలరిపేటలో చీరలు పంపిణీ చేస్తున్న ఎంపీ ఎంవీవీ, తదితరులు

ఆరిలోవ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను తూర్పు నియోజకవర్గంలో గురువారం ఘనంగా నిర్వహించారు. జీవీఎంసీ 9వ వార్డులో కార్పొరేటర్ స్వాతి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు గన్నమనేని వెంకటేశ్వరరావు(జీవీ) పేద వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు.

◆ 11వ వార్డులో మేయర్ గొలగాని హరి వెంకటకుమారి వైఎస్సార్‌సీపీ నాయకుడు గొలగాని శ్రీనివాస్, కార్యకర్తలతో కలసి డ్రైవర్స్ కాలనీలో జీవీఎంసీ నైట్ షెల్టర్‌లో అనాథుల మధ్య కేక్ కట్‌చేశారు. పేదలకు అన్నదానం చేసి, దుప్పట్లు అందజేశారు.

◆ 12వ వార్డులో కార్పొరేటర్ అక్కరమాని రోహిణి ఆధ్వర్యంలో నియోజవకర్గం ఎన్నికల పరిశీలకుడు మొల్లి అప్పారావు, జిల్లా వైల్డ్ లైఫ్ వార్డెన్ సత్తి మందారెడ్డితో కలసి మేయర్ గొలగాని పేదలకు బియ్యం, చీరలు అందజేశారు. అనంతరం రక్తదాన శిబిరం నిర్వహించారు.

◆ 13వ వార్డులో కార్పొరేటర్ కెల్ల సునీత ఆధ్వర్యంలో రక్తదానం, ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించారు. పేదలకు కంటి పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు కెల్ల సత్యనారాయణ, విక్టర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎంవీపీకాలనీ: జీవీఎంసీ 19వ వార్డు జాలరిపేటలో విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పేర్ల విజయచందర్, సురాడ వెంకటలక్ష్మి, గణేష్, బెహరా వసంత పాల్గొన్నారు.

◆ లాసన్స్‌బే కాలనీలోని ఎంపీ ఎంవీవీ కార్యాలయంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఎంపీ ఎంవీవీ సమక్షంలో పార్టీ కార్యకర్తలు 50 మంది రక్తదానం చేశారు.

మద్దిలపాలెం : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదిన వేడుకల్లో భాగంగా 16వ వార్డులో ఏపీఐఐసీ డైరెక్టర్ మొల్లి అప్పారావు, కార్పొరేటర్ మొల్లి లక్ష్మి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా గోపాలపురం పరిశీలకుడు గన్నమనేని వెంకటేశ్వరరావు పాల్గొని ఈ శిబిరాన్ని ప్రారంభించారు. రక్తదాతలను ఆయన అభినందించారు. ఈకార్యక్రమంలో వార్డు నాయకులు నాగేశ్వరరావు, ఒమ్మి పోలరత్నం పాల్గొన్నారు.

◆ 15వ వార్డులో మాజీ కార్పొరేటర్ నడింపల్లి కృష్ణంరాజు ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ నగర అధ్యక్షుడు కోలా గురువులు పేదలకు, వృద్ధులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సూరిశెట్టి సన్యాసిరావు, మరియదాసు, తదితరులు పాల్గొన్నారు.

◆ 23వ వార్డులో కార్పొరేటర్ గుడ్ల విజయసాయి, వార్డు ఇన్‌చార్జి గుడ్ల సత్యారెడ్డి ఆధ్వర్యంలో 100 మందికి చీరలు పంపిణీ చేశారు.

◆ 15వ వార్డులో వెంకోజీపాలెం సన్‌స్కూల్ వద్ద కార్పొరేటర్ అప్పారి శ్రీవిద్యా ఆధ్వర్యంలో 100 మంది వృద్ధులకు చీరలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నరాల సత్తిబాబు, బుగత ఏసు రత్నం, తదితరులు పాల్గొన్నారు.

ఏయూ క్యాంపస్: జీవీఎంసీ 20వ వార్డు పెదవాల్తేరు కూడలిలో వృద్ధులతకు వైఎస్సార్‌సీపీ నాయకుడు జి.వెంకటేశ్వరరావు(జీవీ) ముఖ్య అతిథిగా దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం పలువురు యువకులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మువ్వల లక్ష్మి, పార్టీ నాయకులు మువ్వల సురేష్, కన్వీనర్లు లక్ష్మణరెడ్డి, పాపారావు, వై.రమణారెడ్డి, పద్మజ, పద్మ, తిలక్, జి.రాజు, అప్పలరెడ్డి, దువ్వి గోవింద, హేమ పాల్గొన్నారు. అనంతరం రక్తదానం చేసిన యువతకు ఏయూ పూర్వ వీసీ ఆచార్య పి.వి.జి.డి.ప్రసాదరెడ్డి చేతుల మీదుగా సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.

బీచ్ రోడ్డులోని గాయత్రి విద్యా పరిషత్ ఎంఎల్‌బీటీ స్కూల్‌లో విద్యార్థులు వినూత్న రీతిలో ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సీఎం చిత్రపటాన్ని, పేరును పూలతో అలంకరించారు. పాఠశాల ప్రిన్సిపాల్ కె.మధురవాణి, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

బీచ్ రోడ్డు: వైఎస్సార్‌సీపీ 21వ వార్డు అధ్యక్షుడు మదుపాడ రవి ఆధ్వర్యంలో బీచ్ రోడ్డులోని వైఎస్సార్ విగ్రహం వద్ద సీఎం వైఎస్ జగన్ పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎంపీ, పార్టీ తూర్పు సమన్వయకర్త ఎంవీవీ సత్యనారాయణ, పార్టీ నాయకుడు జీవీ పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.

◆ జీవీఎంసీ 28వ వార్డులో పార్టీ ఇన్‌చార్జి పల్లా దుర్గారావు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో 26 మంది రక్తదానం చేశారు. పార్టీ నియోజకవర్గం ఎన్నికల పరిశీలకుడు మొల్లి అప్పారావు సమక్షంలో కేక్ కట్ చేసి పిల్లలకు పుస్తకాలు, పండ్లు పంపిణీ చేశారు.

◆ జీవీఎంసీ 22వ వార్డులో 100 మంది పిల్లలకు పుస్తకాలు, పండ్లును పార్టీ వార్డు అధ్యక్షుడు, పోలీసు హౌసింగ్ బోర్డు కార్పొరేషన్ డైరెక్టర్ పీతల గోవింద్ పంపిణీ చేశారు.

◆ బీచ్‌రోడ్డులోని శాంతి ఆశ్రమంలో పార్టీ రాష్ట్ర మహిళా విభాగం జాయింట్ సెక్రటరీ కొనాల వీనిత విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేశారు. పుస్తకాలు, పెన్నులు, మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు టి.అర్జున్, కె.ఎస్.రెడ్డి, భాను, తదితరులు పాల్గొన్నారు.


20వ వార్డులో రక్తదానం చేస్తున్న యువకులు


బీచ్‌రోడ్డులోని వైఎస్సార్ విగ్రహం వద్ద కేక్ కట్ చేస్తున్న ఎంపీ ఎంవీవీ, తదితరులు

ఏయూలో సేవలు


ఏయూలో బియ్యం పంపిణీ చేస్తున్న వీసీ సమత, తదితరులు

ఏయూ క్యాంపస్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ జన్మదిన వేడుకలను వైఎస్ఆర్‌విద్యార్థి యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఏయూలో పారిశుద్ధ్య కార్మికులకు బియ్యం పంపిణీ చేశారు. అనంతరం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఇన్‌చార్జి వీసీ ఆచార్య కె.సమత పాల్గొని రక్తదానం చేసిన విద్యార్థులను అభినందించారు. యూనియన్ జోనల్ ఇన్‌చార్జి రెల్ల జానకీరావు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బత్తుల నిషేక్, విద్యార్థి విభాగం నాయకులు డాక్టర్ ఎం.కల్యాణ్, డాక్టర్ ఎం.మోహన్‌బాబు, డాక్టర్ రాజ్‌కుమార్, మాధవ్, జగన్, భరత్, కౌశిక్, నవీన్ దాస్, ధీరజ్, స్వామి, శ్రీరామ్, నాని పాల్గొన్నారు. వైఎస్ఆర్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకలో వర్సిటీ అధ్యక్షుడు చిన్నిపల్లి లక్ష్మణబాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖాదర్ బాబా, డాక్టర్ ప్రేమానందం, వీర కుమార్, మల్లేశ్వర రెడ్డి, లక్ష్మణ రెడ్డి, సరేష మల్లేటి రాంబాబు పాల్గొన్నారు.


ఏయూలో రక్తదానం చేస్తున్న విద్యార్థులు


పెదవాల్తేరు కూడలిలో దుప్పట్లు పంపిణీ చేస్తున్న జీవీ


28వ వార్డులో రక్తదానం చేస్తున్న యువకులు


15వ వార్డులో పేదలకు చీరలు అందిస్తున్న వార్డు నాయకులు


15వ వార్డులో మాజీ కార్పొరేటర్ కృష్ణంరాజు ఆధ్వర్యంలో పండ్లు అందిస్తున్న కోలా గురువులు


23వ వార్డులో పేదలకు పండ్లు అందిస్తున్న కార్పొరేటర్ గుడ్ల విజయసాయి, సత్యారెడ్డి

క్లుప్తంగా

సీఎం జగన్‌కు ఎంపీ ఎంవీవీ జన్మదిన శుభాకాంక్షలు



అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి పర్యటన కోసం విచ్చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గురువారం ఉదయం విశాఖ విమానాశ్రయంలో ఎంపీ, వైఎస్సార్ సీపీ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త ఎంవీవీ సత్యనారాయణ మర్యాద పూర్వకంగా కలిశారు. సీఎంకు పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

అభివృద్ధి పనులకు శ్రీకారం


19వ వార్డులో అభివృద్ధి పనులకు భూమి పూజ చేస్తున్న ఎంపీ ఎంవీవీ, తదితరులు

ఎంవీపీ కాలనీ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ గురువారం పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. 19వ వార్డు పెదజాలరిపేటలో రూ.84.65 లక్షల ఎంపీ ల్యాండ్స్‌తో మత్స్యకారులకు వలల మరమ్మతులకు కేంద్రం, కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఇదే వార్డు శివగణేష్‌నగర్, జాలరి ఎండాడ ప్రాంతాల్లో రూ.97.23 లక్షలతో మరో వలల మరమ్మతుల కేంద్రం, కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఈఈ రత్నాకర్‌రెడ్డి, డీఈ శ్రీనివాసరాజు, ఏఈ శిరీష, వార్డ్ ఇన్‌చార్జ్ సూరాడ వెంకటలక్ష్మి, పరసన్న, వసంత, గణేష్ పాల్గొన్నారు.

విశాఖ మరియ మ్యాక్స్‌లో క్రిస్మస్ వేడుకలు


ట్రాన్స్‌జెండర్‌కు నిత్యావసర సరకులు అందిస్తున్న విశాఖ మరియ మ్యాక్స్ సిస్టర్లు

ఆరిలోవ: ఆరిలోవలో విశాఖ మరియ మ్యాక్స్ ఆధ్వర్యంలో గురువారం క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు క్రిస్మస్ పాటలు, నాటికలు, డ్యాన్స్ ప్రదర్శించి ఆకట్టుకున్నారు. ఇందులో భాగంగా నిర్వాహకులు పేదలకు, ట్రాన్స్‌జెండర్లకు చీరలు, దుప్పట్లు, బియ్యం, చింతపండు, నూనె, బెల్లం తదితర నిత్యావసర సరకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిస్టర్లు అనిత, సౌలి, ఆని, నిర్మల, ఫిలోమిన, విశాఖ మరియ మ్యాక్స్ మహిళలు పాల్గొన్నారు.

ఎస్-3 స్పోర్ట్స్ ఎరీనా క్రీడాకారుడి ప్రతిభ


సిల్వర్ మెడల్, చాంపియన్ ట్రోఫీతో పార్థివ్

ఎంవీపీ కాలనీ: గుజరాత్‌లోని వడోదరలో జరిగిన 67వ జాతీయ స్కూల్ గేమ్స్‌లో ఎంవీపీ కాలనీలోని ఎస్-3 స్పోర్ట్స్ ఎరీనా క్రీడాకారుడు రాపేటి పార్థివ్ ప్రతిభ చాటాడు. టీమ్ చాంపియన్‌షిప్‌లో సత్తా చాటి సిల్వర్ మెడల్ సాధించాడు. స్పోర్ట్స్ ఎరీనాలో శిక్షణ పొంది సిల్వర్ మెడల్ సాధించడంపై సంస్థ నిర్వాహకుడు సాహిని, పలువురు కోచ్‌లు పార్థివ్‌కు అభినందనలు తెలిపారు.

ఏయూ సమాచారం

బయో కెమిస్ట్రీలో స్మారకోపన్యాసం


ఆచార్య బలరామ్‌ని సత్కరిస్తున్న రిజిస్ట్రార్ ఎం.జేమ్స్ స్టీఫెన్

ఏయూ క్యాంపస్: ఆంధ్ర విశ్వవిద్యాలయం బయో కెమిస్ట్రీ విభాగం ఆధ్వర్యంలో ఆచార్య టి.ఎం.రాధాకృష్ణ-టి.ఎం.భారతిల స్మారకోపన్యాసాన్ని 'రీసెంట్ ట్రెండ్స్ అండ్ డెవలప్‌మెంట్స్ ఇన్ బయోకెమిస్ట్రీ'అంశంపై గురువారం ఏయూ టీఎల్ఎన్ సభా మందిరంలో నిర్వహించారు. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్(బెంగళూరు) పూర్వ సంచాలకులు, నేషనల్ సెంటర్ ఫర్ బయోలాజికల్ సైన్సెస్ చైర్ ప్రొఫెసర్ పద్మభూషణ్ అవార్డు గ్రహీత ఆచార్య పి.బలరామ్ 'ది ఎవల్యూషన్ ఆఫ్ బయెకెమిస్ట్రీ అండ్ ద బర్త్ ఆఫ్ బయాలజీ'అంశంపై కీలకోపన్యాసం చేశారు. ముందుగా ఆచార్య టి.ఎం.రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆచార్య పి.బలరామ్ భారతి, రసాయన శాస్త్రాలు, జియాలజీ, బయోకెమిస్ట్రీ, బయాలజీలు ఆవిర్భావం, ప్రగతిని వివరిస్తూ వాటి ప్రాధాన్యతను వివిధ ఉదాహరణలతో వివరించారు. శాస్త్రీయ ఆవిష్కరణలకు తుది అంటూ లేదని ప్రకృతి నిరంతరం మనకు గుర్తుచేస్తుందన్నారు. ఆచార్య టి.ఎం.రాధాకృష్ణన్ ఐఐఎస్‌సీ పూర్వ విద్యార్థి కావడం గర్వకారణమన్నారు. బయో కెమిస్ట్రీ 1921 నుంచి భారత్‌లో బయోకెమిస్ట్రీ బోధనలో ఉందని, 1960 దశకం నుంచి దేశవ్యాప్తంగా పలు విశ్వవిద్యాలయాల్లో దీనిని కోర్సుగా అందించాయని తెలిపారు. వీటిలో ఏయూ ఒకటి అని చెప్పారు. ఏయూలో విద్యార్థుల సౌకర్యార్థం పరిశోధన కేంద్రాలు, స్టార్టప్, ఎకో సిస్టంలను సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.శ్రీనివాసరావు వివరించారు. అనంతరం వర్సిటీ తరఫున ఆచార్య పి.బలరామ్‌ని రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ సత్కరించి, జ్ఞాపిక బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఏయూ బయోకెమిస్ట్రీ విభాగాధిపతి ఆచార్య పి.సుభాషిణి దేవి, ఆచార్య టి.రాఘవరావు, ఆచార్య కె.పి.జె.హేమలత, ఆచార్య పి.రాధిక, డాక్టర్ పి.అపరంజి, విశ్రాంత ఆచార్యులు, పూర్వ విద్యార్థులు, విభాగ విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రంథాలయానికి పుస్తకాల బహూకరణ


పుస్తకాలు బహూకరిస్తున్న ఆచార్య ప్రేమానందం

ఏయూ క్యాంపస్: ఆంధ్ర విశ్వవిద్యాలయం గ్రంథాలయానికి ఏయూ రాజనీతి శాస్త్రం, ప్రభుత్వ పాలనా శాస్త్ర విభాగం ఆచార్యులు పేటేటి పేర్మానందం తాను రచించిన 25 ప్రజా సంకల్పయాత్ర పుస్తకాలను బహూకరించారు. గురువారం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ఈ పుస్తకాలను ఏయూ గ్రంథాలయంలో విద్యార్థులకు అందుబాటులో ఉంచాలని కోరుతూ ఏయూ ఇన్‌చార్జి వీసీ ఆచార్య కె.సమతకు అందజేశారు. వైఎస్ జగన్ చేపట్టిన ప్రజా సంకల్ప యాత్ర సమగ్ర వివరాలతో ఈ పుస్తకాన్ని రచించినట్టు ఆయన తెలిపారు.

సంపూర్ణ అవగాహనతోనే కాలుష్య నివారణ


మాట్లాడుతున్న కౌశిక శరవణన్

బీచ్ రోడ్డు: సంపూర్ణ అవగాహన ప్రచారంతోనే కాలుష్య నివారణ సాధ్యమని ఇండియన్ పొల్యూషన్ కంట్రోల్ అసోసియేషన్ కోఆర్డినేటర్ కౌశిక శరవణన్ అన్నారు. గురువారం నగరంలోని ఓ హోటల్‌లో ఎఫెక్టివ్ ప్లాస్టిక్ వేస్ట్ కలెక్షన్ అండ్ రీసైక్లింగ్ అనే అంశంపై సదస్సు జరిగింది. ఈ సందర్భంగా శరవణన్ మాట్లాడుతూ పర్యావరణ నిర్వహణలో పాత్ర, స్థిరమైన మార్పు కోసం రెండు దశాబ్దాల ప్రయాణాన్ని వివరించారు. ప్లాస్టిక్ వినియోగం, పారవేయడం వంటి బాధ్యతాయుతమైన వైఖరిపై శిక్షణ ఇవ్వాలన్నారు. ఇందు కోసం 80 నివాస ప్రాంతాలలో 100 సంస్థలతో ప్లాస్టిక్ వ్యర్థాల కోసం సమర్థవంతమైన సేకరణ, రీసైక్లింగ్ వ్యవస్థను నిర్మించడంపై డీఆర్‌వోపీ ప్రాజెక్ట్‌ను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆచార్య నాగార్జున యూనివర్సిటీ మాజీ వీసీ బాలమోహన్‌దాస్, నావల్ ఆఫీసర్స్ రెసిడెన్షియల్ ఏరియా చైతన్య, తదితరులు పాల్గొన్నారు.

రూ 1.24 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ఆరిలోవ: జీవీఎంసీ 11వ వార్డు మేయర్ గొలగాని హరి వెంకటకుమారి గురువారం పలు కాలనీల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. గాంధీనగర్, కృష్ణానగర్, శ్రీరాంనగర్‌లలో రూ 1.24 కోట్లు జీవీఎంసీ నిధులతో రోడ్లు, కాలువల పనులను స్థానికులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వార్డులో ఇప్పటికే కొన్ని రూ. కోట్ల జీవీఎంసీ నిధులతో పలు అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. సుమారు మూడేళ్లుగా వార్డులో నిత్యం అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయన్నారు. ప్రస్తుతం మరో రూ 1.24 కోట్లతో గురువారం గాంధీనగర్, కృష్ణానగర్, శ్రీరాంనగర్‌లలో సీసీ రోడ్లు, కాలువల పనులు ప్రారంభించామన్నారు. ఈ పనులు నాణ్యతతో త్వరగా జరిపించాలని చేయాలని జీవీఎంసీ ఇంజినీరింగ్ అధికారులను ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు గొలగాని శ్రీనివాస్, జీవీఎంసీ వర్క్స్ ఏఈ వెంకటరావు, స్థానికుల వైఎస్సార్‌సీపీ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

సీఎం వైఎస్ జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం


22వ వార్డులో మాట్లాడుతున్న జీవీ

బీచ్ రోడ్డు: రాష్ట్రాభివృద్ధి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమవుతుందని వైఎస్సార్ సీపీ నాయకుడు జీవీ తెలిపారు. జీవీఎంసీ 22వ వార్డులో పార్టీ వార్డు అధ్యక్షుడు పీతల గోవింద్ ఆధ్వర్యంలో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జీవీ సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు.

◆ జీవీఎంసీ 28వ వార్డులో పార్టీ వార్డు ఇన్‌చార్జి పల్లా దుర్గారావు అధ్వర్యంలో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. పార్టీ తూర్పు నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు మొల్లి అప్పారావు పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించి ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అమ్మ సన్నిధి.. భక్తజన పెన్నిధి


స్వర్ణాభరణ అలంకరణలో సిరులతల్లి

డాబాగార్డెన్స్: విశాఖ వాసుల ఆరాధ్యదైవం సిరుల తల్లి కనకమహాలక్ష్మి అమ్మవారి దర్శనం కోసం భక్తులు పోటెత్తారు. మార్గశిర మాసోత్సవాల్లో భాగంగా రెండో గురువారం పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. పసుపు కుంకుమ నీళ్లతో అమ్మవారికి అభిషేకం జరిపారు. పెద్ద ఎత్తున క్షీరాభిషేకం నిర్వహించి, పసుపు పూశారు. అనంతరం అమ్మవారికి స్వర్ణాభరణ అలంకరణ చేసి బుధవారం అర్ధరాత్రి 12.05 నుంచి 1.30 గంటల వరకు భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. తర్వాత వెండి కవచం తొడిగారు. పలువురు ప్రముఖులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ఈవో కె.శిరీష, ధర్మకర్తల మండలి చైర్‌పర్సన్ కొల్లి సింహాచలం, ధర్మకర్తలు సత్యరూపవాణి, మళ్ల ధనలత, బెహర వెంకటరత్నం, బుద్దల అనురాధ, ఎస్.సతీష్, వంకాయల మారుతీప్రసాద్, ఎన్ఎస్ఎస్ సుబ్రహ్మణ్యం, గురమ్మ, ఎస్.సురేష్, కొడమంచలి శ్రీనివాసశర్మ, ప్రత్యేక ఆహ్వానితులు ఏవీ రామకృష్ణారావు, గండెం ప్రకాష్, ఏఈవో కె.తిరుమలేశ్వరరావు, కార్యనిర్వాహక ఇంజినీర్ సీహెచ్‌వీ రమణ తదితరులు అమ్మవారి సేవలో పునీతులయ్యారు.

కనకమహాలక్ష్మికి టీటీడీ పట్టు వస్త్రాల సమర్పణ

మార్గశిర మాసోత్సవాలు పురస్కరించుకుని తిరుమల తిరుపతి దేవస్థానం అమ్మవారికి పట్టు వస్త్రాలు అందజేసింది. ఆలయ సంప్రదాయం ప్రకారం టీటీడీ ప్రతినిధులకు స్వాగతం పలికి.. వారిచే అమ్మవారికి విశేష పూజలు చేయించారు. వేద ఆశీర్వచనం అనంతరం ప్రసాదం అందజేశారు.

గుర్తింపు కార్డులు తప్పనిసరి

సీతమ్మధార: సీతమ్మధార రైతుబజార్‌లో గురువారం జిల్లా వ్యవసాయ, వాణిజ్య మార్కెటింగ్ శాఖ అధికారి ఎస్.కె.యాసిన్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మరుగుదొడ్లను, రైతుల ఐడీ కార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తప్పనిసరిగా ఐడీ కార్డులు తీసుకురావాలని, లేనిపక్షంలో లోనికి ప్రవేశం లేదన్నారు. ధరల పట్టికలో కంటే ఎక్కువకు విక్రయిస్తే చర్యలు తప్పవన్నారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

ఆరిలోవ: ఆరిలోవ ప్రాంతంలో విద్యుత్ మరమ్మతులు పనులు శుక్రవారం జరగనున్నాయి. 33/11 కేవీ పైనాపిల్ కాలనీ ఎస్ఎస్ పరిధిలో జరగనున్న విద్యుత్ మరమ్మతులు సందర్భంగా పలు చోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనుందని ఏపీ ఈపీడీసీఎల్ జోన్-3 ఈఈ పి.శ్రీనివాసరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సీబీడీ కార్యాలయం, పైనాపిల్ కాలనీ, కామాక్షినగర్, ఎస్ఎస్ఎన్ నగర్, శ్రీకృష్ణాపురం, రామకృష్ణాపురం, ముడసర్లోవ, శ్రీకాంత్‌నగర్, జేఎన్ఎన్‌యూఆర్ఎం కాలనీ, ఆరిలోవ ఆఖరి బస్ స్టాప్, పాండురంగాపురం, ఎస్‌కేఎంఎల్ నగర్, శివాజీనగర్, లక్ష్మీనగర్, దుర్గాబజార్, ప్రగతినగర్, రాజీవ్‌నగర్, పోలీస్ స్టేషన్, నెహ్రూనగర్, టీబీసీ పాయింట్ ప్రాంతాలలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్టు పేర్కొన్నారు. ఆయా ప్రాంతాల ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.